మండలంలోని ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-వెలిగండ్ల : మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను వెలిగండ్ల మండలంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. సినారెడ్డి 21 పంచాయతీలలోని పనుల రికార్డులను పరిశీలించి మాస్టర్లు కొలతలలో తప్పిదాలను గుర్తించారు. దీనికి గాను ఆరు లక్షల 65 వేల రూ.లు రికవరీ చేస్తున్నట్లుగా తెలిపారు. మొత్తం ఉపాధి హామీ కింద 8,61,19,571 పంచాయతీరాజ్ 77,98,211 ఆర్డబ్ల్యూఎస్ 3,40,750 ఎస్ ఎస్ ఏ 10,74,492 మొత్తం 791 పనులు గాను 9,53,25,024 ఖర్చు చేసినట్లు తెలిపారు పదిరోజుల తనిఖీ అనంతరం వివరాలు వెల్లడిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్, డివిఓ ఝాన్సీ హౌస్ మెన్ శ్రీకాంత్ రెడ్డి, ఏపీవో శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ముందస్తు జగనన్న జన్మదిన వేడుకలలో గంగసాని, పువ్వాడి

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో కేక్ కట్ చేసి ముందస్తు జన్మదిన వేడుకలను జగన్మోహన్ రెడ్డికి తెలిపారు. కార్యక్రమంలో మంత్రి ఆదిమూలపు సురేష్, శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్‌తో పాటు పామూరు మండల నాయకులు ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ భాష, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు తదితరులు పాల్గొని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలో గల డ్వాక్రా బజార్లో డిఆర్డిఏ వైకెపి సిబ్బంది ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి సిబ్బందితో పంచుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిబ్బంది అందరూ కలిసి కార్యాలయంలో పండుగ వాతావరణంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపు కోవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకేపీ ఏపీఎం రమేష్ బాబు, ఎంపీపీ పోరెడ్డి అరుణ, జడ్పిటిసి నారు బాపన్ రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండ య్య, ఎల్ సి నాగభూషణం, సీసీలు మనోకుమారి, స్వామి, స్త్రీ నిధి మేనేజర్ సులోచన, మండల అన్ని గ్రామ సంఘాల వివో ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో జగనన్న పరిపాలన సురక్షితం

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం నాగిరెడ్డి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ప్రభుత్వము వర్గ భేదాలు లేకుండా అన్ని సామాజిక వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని అన్నారు. ఎంపీడీవో తాతపూడి సుకుమార్, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్య క్షులు దేవసహాయం సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు ఎలుక రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, గిద్ద బ్రహ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి, యువత అధ్యక్షులు నాని తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కనిగిరికి తరలి వెళ్లిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పామూరు: కనిగిరిలో జరుగుతున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి మండలం నుండి అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి జెండా ఊపగా వైసీపీ కార్యకర్తల వాహనాలు కనిగిరి వెళ్లాయి. మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, షేక్ ఖాదర్ బాషా, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ డైరెక్టర్ బాలాజీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బుర్ర, ఎంపీపీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి పట్టణంలోని బుధవారం పామూరు రోడ్డు నందు బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ప్రక్కన ఉన్న స్థలంలో పెద్ద ఎత్తున హనుమంతునిపాడు మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇన్‌ఛార్జ్ కస్తాల బాలాజీకి ఏఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ప్రభుత్వం జీవో విడుదల చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండలం ఎంపీపీ గాయం సావిత్రి చేతుల మీదుగా కస్తాల బాలాజీకి పూలమాల వేసి ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏఎంసీ డైరెక్టర్ బాలాజీ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలకు జగనన్న ప్రభుత్వం చేస్తున్న రాజకీయ సామాజిక ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ చేతుల మీదుగా కస్తాల బాలాజీకి పూలమాల వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏఎంసీ డైరెక్టర్ బాలాజీ మాట్లాడుతూ బడుగు, బలహీన, వర్గాలకు జగనన్న ప్రభుత్వం చేస్తున్న రాజకీయ సామాజిక ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలానే కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని శాసనసభ్యుల కోసం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని బాలాజీ అన్నారు.

13వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవుండ్ల శ్రీనివాస్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రైతు సంఘం 13వ జిల్లా మహాసభలు త్రిపురాంతకంలోని ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రంలో డిసెంబర్ 28,29 తేదీలలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవుండ్ల శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. బుధవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ తిండి గింజలు పండించే రైతులు వాతావరణ అను కూల పరిస్థితులు ఒకవైపు వెన్నంటుతుంటే, మరోవైపు కల్తీ విత్తనాలు, కల్తీ పురుగు మందులు, కల్తీ ఎరువు లతో పాటు గిట్టుబాటు ధరలు లేక నష్టాలపాలై లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారు. రైతు లను ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు రైతే దేశానికి వెన్నెముకని, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని అనేక హామీలు ఇచ్చి అనంతరం హామీల అమలుపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఉద్ధరిస్తామంటూ మూడు వ్యవసాయ చట్టాలను తెచ్చారన్నారు. విద్యుత్తు బిల్లు తెచ్చేందుకు పూనుకున్నారన్నారు. 13 నెలలు ఢిల్లీ సరిహద్దులలో రోడ్లమీద గుడారాలు వేసుకొని వంటావార్పుతో లక్షలాదిమంది రైతులు చారిత్రాత్మక ఉద్యమం నిర్వహించారన్నారు. సుమారు 700 మంది రైతులు చనిపోయార న్నారు. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి మూడు చట్టాలను రద్దు చేయించుకో గలిగారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో రైతాంగ ఆత్మహత్యలు కొనసాగు తూనే ఉన్నాయ న్నారు. పశ్చిమ ప్రాంత ఆశా జ్యోతైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం రైతు సంఘం, సీపీఐ ఆందోళన చేసిన ఫలితంగా పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ 1996 మార్చి 6న శంకుస్థాపన చేసినా, ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నేటికీ పూర్తి కాలేదు అన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు, సంగమేశ్వర ప్రాజెక్టు, చిన్నపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం, కోటగట్ల రిజర్వాయర్, తీగలేరు-5 ఛానల్ తదితర ప్రాజెక్టు పనులు ముందుకు సాగటం లేదన్నారు. వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి భవిష్యత్ కార్య క్రమం రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సభలలో రాష్ట్ర, జిల్లా స్థాయి రైతు సంఘాల ప్రముఖులు హాజరవుతారన్నారు. రెండు రోజులపాటు జరిగే మహాసభల జయ ప్రధానికి రైతులు, రైతు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం సీనియర్ నాయకులు టీసీఎచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి. కృష్ణ గౌడ్, రైతు సంఘం నియోజకవర్గ కార్య దర్శి బాణాల రామయ్య, యర్రగొండపాలెం మండల కార్యదర్శి గురవయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

- ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి.

విశాలాంధ్ర-ఒంగోలు : తీవ్రమైన కరువు మరియు తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమా రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లను డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్ర మైన పొన్నలూరులోని కుర్రా సవడారెడ్డి భవన్‌లో జరిగిన రైతు సంఘం కొండపి నియోజకవర్గం మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన హనుమారెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని రైతాంగం కరువు, తుఫాను వల్ల నష్టపోయారని వారిని ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీన మేషాలు లెక్కిస్తున్నా యని అన్నారు. పశ్చిమ ప్రకాశం జిల్లాను కరువు కాటకాల నుంచి ఆదుకోవడం కోసం పోరాడి సాధించుకున్న పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తున్నది. కందుల ఓబుల రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టులో కొట్టుకు పోయిన రెండు, మూడు గేట్లను సత్వరమే పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కే వీరారెడ్డి మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు కుడి కాలవ నుంచి ముసి, పాలేరు నదులకు అనుసంధానం చేసి వెనుకబడిన కొండేపి నియోజక వర్గానికి నీటి వస్తే కల్పించాలని కోరారు. పాలేరు నదిపై నిర్మిస్తున్న పోతల చెంచయ్య సంగమేశ్వరం ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసి వెలుగొండ ప్రాజెక్టు నీటి తోటి స్థిరీకరణ చేయాలని కోరారు. గద్దల బాలకోటయ్య, కాట్రగడ్డ నరసింహా రావు, ఎం. శ్రీనివాసరావు, డి బాలాజీ, ఉన్నం శ్రీని వాసరావు, జి ప్రసాద్, కే. సాయి, వరమ్మ, గోవిందమ్మ రైతులు పాల్గొన్నారు.

వైసీపీ సీట్ల మార్పుపై టీడీపీది అనవసరపు రాద్ధాంతం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-కనిగిరి : వైసీపీ సీట్ల మార్పుపై ఎల్లో మీడియా, తెలుగుదేశం పార్టీ అనవసరంగా రాద్ధాంతం చేస్తుందని పురపాలక శాఖ మంత్రి ఆదిములకు సురేష్ అన్నారు. చంద్రబాబు నాయుడు, బాలకృష్ణ సొంత నియోజకవర్గాలైన చంద్రగిరి, గుడివాడ వదిలి కుప్పం, హిందూపురం నుంచి ఎందుకు పోటీ చేస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైసీపీ అభ్యర్థుల బల బలాలను పరిగణలోకి తీసుకొని సీట్ల మార్పు చేస్తున్నారని అన్నారు. బుధవారం కనిగిరిలో ఏఎంసీ చైర్మన్ చింతకుంట్ల సాల్మన్ రాజు పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందించడంతో పాటు అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. సెమీ క్రిస్మస్, ముందస్తు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పాస్టర్లకు, ఇమామ్‌లకు దుస్తులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు, ఎంపీపీ దంతలూరి ప్రకాశం, ఏపీ వాసవి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, రాష్ట్ర మెడికల్ బోర్డు కౌన్సిలర్ సభ్యులు పెరుగు మురళీకృష్ణ, ఎంపీటీ సీలు కౌన్సిలర్లు సర్పంచ్లు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడటం మనందరి బాధ్యత

జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : విద్యుత్‌ను పొదుపుగా వాడటం మనందరి బాధ్యత అని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఒంగోలు నగరంలో నిర్వహించిన విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఒంగోలులోని సీపీడీసీఎల్ ఎస్ఈ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ రాజధాని సెంటర్, నెల్లూరు బస్టాండ్ సెంటర్, కలెక్టర్ కార్యాలయం మీదుగా చర్చి సెంటర్ వరకు సాగింది. అనంతరం చర్చి సెంటర్‌లో మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్నవారు విద్యుత్ పొదుపు ప్రతిజ్ఞ చేశారు. కలెక్టర్ విలేకరులతో మాటాడుతూ, విద్యుత్ వినియోగంలో సంప్రదాయేతర ఇంధన వినియోగం పెరగాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్ష మేరకు 2075 నాటికి మన దేశం కర్బన ఉద్గార రహిత దేశంగా అవతరించాలన్నారు. ఈ లక్ష్య సాధన కోసం మనందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.సి.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ. సత్యనారాయణ, ఈ.ఈ.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పురుగు మందుల షాపులు తనిఖీ

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరులోని పలు ఎరువులు మరియు పురుగు మందులు దుకాణాల్లో డి. బాలాజీ నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు గిద్దలూరు మరియు విజయ భాస్కర్‌రెడ్డి మండల వ్యవసాయాధికారి గిద్దలూరు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు శ్రీ కృష్ణ ట్రేడర్స్, శ్రీ మణికంఠ రైతు డిపో మరియు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ట్రేడర్స్ దుకాణాల్లో నిర్వహించి జి-3 పత్రాలు లేని బయోస్టిములెంట్స్ రూ. 285500/- సరుకు అమ్మకాలు నిలుపుదల చేశామని తెలిపారు. బయోస్టి ములెంట్స్ అమ్మే డీలర్స్ తప్పకుండా జి-3 సర్టిఫికెట్ ఉన్నవి మాత్రమే అమ్మవలెనని, రైతులకు బిల్లులు తప్పకుండా ఇవ్వవలెను సూచించారు. రైతులు లైసెన్స్ పొందిన డీలర్స్ వద్దనే కొనుగోలు చేయవ లెనని, తప్పకుండా రసీదులు పొందవలెనని సూచించారు.

కలెక్టర్‌ను కలిసిన సబ్ కలెక్టర్ రాహుల్

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం నూతన సబ్ కలెక్టర్‌గా రాహుల్ మీనా నియమితులయ్యారు. బుధవారం ఉదయం కలెక్టర్ దినేష్ కుమార్‌ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఇప్పటివరకు ఇక్కడ సబ్ కలెక్టర్‌గా పనిచేసిన సేతు మాధవన్ రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్‌కు సీఈఓగా బదిలీ అయ్యారు.

ఉపాధ్యాయులకు ట్యాబులు అందజేత

ట్యాబులు అందిస్తున్న ఎంఈఓ దాస్ ప్రసాద్

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని వెలిగండ్ల విద్యా వనరుల కేంద్రం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బుధవారం ఎంఈఓ దాస్ ప్రసాద్ ట్యాబ్ అందజేశారు. 380 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు గాను మొదట విడతగా 270 ట్యాబులు పందువ నాగులవరం వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు అందించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఆలూరి మోహన్, వెంకట్‌రెడ్డి, పీఈటీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు బిక్షాటనతో నిరసన

సమ్మెలో భాగంగా 9వ రోజు

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయపరమైన కోర్కెలను తీర్చకపోవ డంపై బుధవారం ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, న్యాయపరమైన వారి కోర్కెలను పరిష్కరించకపోవడంతో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మె బాట పట్టారు. సమ్మెలో భాగంగా 9వ రోజు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన దర్శిలో తాళ్లూరు మండల కార్యకర్తలు, ఆయాలు బిక్ష పాత్రలు పట్టుకొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. తాళ్లూరు మండల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

విశాలాంధ్ర-తాళ్లూరు : పేకాట ఆడుతున్నారని సమాచారంతో తాళ్లూరు ఎస్సై వైవి రమణయ్య తన సిబ్బందితో పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మండలంలోని తూర్పు గంగవరం పరిసర ప్రాంతంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం తెలుసుకొని ఎస్సై వైవి రమణయ్య తన సిబ్బందితో హుటాహుటీన స్థావరంపై దాడి చేయగా పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులు లను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలు, 6900 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. పేకాట, బెట్టింగ్ లాంటి దుర్వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన ప్రజలకు హితవు పలికారు.

100 మంది సాధువులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని పాపాయిపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోలూరి వెంకటస్వామి 100 మంది యాచకులు, వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తాను దివ్యంగుడైనప్పటికీ తన చుట్టూ ఉన్నవారికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం తనకు వస్తున్న దివ్యాంగుల పెన్షన్ నుంచి కొంత డబ్బును సమకూర్చుకొని ఏదో ఒక కార్యక్రమాన్ని చేపడుతు న్నట్లు తెలిపారు. చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని రోడ్ల వెంట బిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి వారికి దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. మన చుట్టూ ఉన్నవారికి చేతనైనంత సహాయం చేయాలన్నారు. పెరాజియం సంఘ పెద్దలు జాకుల్, పంచాయతీ సెక్రెటరీ నరేంద్ర, వికలాంగుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

రెండు చోట్ల ఓట్లు కలిగి ఉండటంపై విచారణ

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని గుదేవారిపాలెం పంచాయతీలో కొందరికి రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉండటం పై బుధవారం తహసిల్దార్ విచారణ ప్రారంభించారు. ఈ పంచాయితీకి చెందిన కొంతమంది గుంటూరులో వ్యాపారాల నిమిత్తం నివాసమంటున్నారు. పీసీపల్లి మండలం గుదేవారి పాలెం గ్రామంలో గుంటూరులో 177 మందికి రెండుచోట్ల ఓట్లు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. దీంతో బుధవారం గ్రామ సచివాలయం దగ్గర విచారణ ప్రారంభించి రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్నవారికి నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. అయితే రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్నవారు. మా స్వగ్రామంలోనే ఓటు హక్కు కావాలని తహసిల్దార్‌కు విన్నవించుకున్నట్లు సమాచారం. తహసీల్దార్ వెంట డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఆటో బోల్తా పడి పలువురికి గాయాలు

గాయాల పాలైన అంగన్వాడీ కార్యకర్త

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని కంకణంపాడు వద్ద బుధవారం ఆటో బోల్తా పడి పలువు రికి తీవ్ర గాయాలయ్యాయి. అంగన్వాడీ ధర్నా కార్యక్రమానికి వస్తున్న క్రమంలో కంకణంపాడు మలుపు వద్ద ఆటో బోల్తా పడి అంగనవాడి కార్యకర్తకు తీవ్ర గాయాలైనట్లు ఈమె హనుమంతునిపాడు మండలం మండలానికి చెందిన వరలక్ష్మి అని తోటి ప్రయాణికులు తెలిపారు.

ఈ-పంట నమోదు ప్రక్రియ పరిశీలన

- మండల వ్యవసాయ అధికారి కె.రాజశ్రీ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని దద్దవాడ, తాటిచెర్ల గ్రామంలో ఈ-పంట నమోదు ప్రక్రియను పరిశీలించి, 2023-24 రబీ సీజన్‌కి సంబంధించి అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఈ- పంట నమోదు జరుగు తుందని వ్యవసాయ అధికారి కె.రాజశ్రీ తెలిపారు. ప్రతీ ఒక్క రైతు రబీలో వేసిన ప్రతీ పంటను నమోదు చేసుకోవాలని రైతులకు తెలిపి, ఈ-పంట చేపించుకుంటేనే ప్రభుత్వం నుండి వచ్చే ఇన్పుట్ సబ్సిడీ, పంట ఇన్సూరెన్స్, సున్నా వడ్డీ మొదలైనవి వర్తిస్తాయని తెలిపారు. శెనగ పంటలో లద్దె పురుగు శెనగ పచ్చ పురుగు నివారణకు మోనో క్రొటోఫాస్,13:0:45 పిచికారి చేసి, 20 రోజుల తర్వాత రెండోసారి ఇమామెక్టిన్ బెంజోయేట్ (ప్రోక్లెం), 13:0:45 పిచికారి చేయవలెనని రైతులకు తెలిపారు. పి.మహబూబ్ సుభాని, ఎంపీఈఓ పి.గురప్పుడు, పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 26వ తేదీ నుంచి మున్సిపాలిటీలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నామని బుధవారం గిద్దలూరు నగర పంచా యతీ కమిషనర్ వై రామకృష్ణయ్యకి మున్సిపల్ కార్మి కులు సమ్మె నోటీస్ ఇచ్చారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి నాగయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పని చేస్తున్న పారిశుద్ధ్య ఇంజనీ రింగ్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని రిటైర్డ్ అయిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఇంజనీరింగ్ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో ఈనెల 26వ తేదీ నుంచి రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపాలిటీలో నిరవధిక సమ్మె చేస్తున్నామని అన్నారు. మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఎం.మురళి పి.రవి పాల్గొన్నారు.

వంటావార్పుతో అంగన్వాడీల వినూత్న నిరసన

వంటా వార్పు నిర్వహిస్తున్న అంగన్వాడీలు

మాట్లాడుతున్న ఏఐటియుసి జిల్లా కార్యదర్శిఇబ్రహీం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ, సీఐటీయు ల ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె కార్యక్రమం బుధవారానికి 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా బేస్తవారిపేటలో అంగన్వాడీలు వంటావార్పు కార్యక్రమం నిర్వహించి, వినూత్నంగా నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్ కే యం డి ఇబ్రహీం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, కనీస వేతనం రూ. 26,000లు ఇవ్వాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని, అంగన్వాడీల పట్ల చిన్న చూపు, నిర్లక్ష్య వైఖరిని మానుకోవాలని, రిటైర్మెంట్ వయసును 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే సుబ్బారావు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాజేశ్వరి, సరళ, శారద, ఆదిలక్ష్మి, శ్రీదేవి, అర్ధవీడు, కంబం, బేస్తవారిపేట మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

దారపనేనిని పరామర్శించిన డాక్టర్ జయప్రకాష్ సాయి

విశాలాంధ్ర-పామూరు : అపోలో హాస్పిటల్స్ ప్రముఖ డయాబెటిస్ వైద్యనిపుణులు, ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ అడ్వైజర్ డాక్టర్ జయ ప్రకాశ్ సాయి బుధవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

రేపు ఉప్పుగుండూరులో గజస్తంభ ప్రతిష్ట

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో పార్కు వేయించేసి ఉన్న అభయ గణపతి ఆలయంలో శుక్రవారం గజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆలయం వద్ద రుత్వికులు ప్రత్యేక హోమాలు నిర్వహించారు. విశేష పూజా కార్యక్రమాలు శాంతిహోమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ కోరారు.

కంది పంటను పరిశీలన

మండల వ్యవసాయ అధికారి భాస్కర్‌రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని కంచిపల్లి గ్రామంలో కంది పంట లను మండల వ్యవ సాయ అధికారి విజయ భాస్కర్ రెడ్డి బుధవారం క్షేత్ర పరిశీలన చేశారు.కంచిపల్లి గ్రామంలో రైతు పాలుగుళ్ల సూర్య రంగారెడ్డి కంది పంట (రకం స్కంద-111) 1.67 ఎకరాల్లో సాగుచేయడం జరిగింది. ఈ రకం వెర్రి తెగులును తట్టుకొని ఎటువంటి చీడపీడలు ఆశించకుండా ఆరోగ్యం గా ఉండడం జరిగిందని,ఈ రకం ఎకరాకు 10-12 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు వచ్చే సంవత్సరం ఈ రకాన్ని సాగుచేసిన యెడల మంచి దిగుబడులు సాధించి ఆర్థికంగా పురోగతి చెందవచ్చునని రైతులకు భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ సంయుక్త కార్యదర్శి గోళ్ళ మాల్యాద్రికి సన్మానం

విశాలాంధ్ర-పామూరు : రెండు రోజులపాటు ఉత్తరప్రదేశ్‌లోని ఆలీగర్లో సదాశి పేరడైజ్ రిసార్ట్‌లో అఖిలభారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ సమ్మేళనం కార్య వర్గ సమావేశాలు జరిగినవి. ఈ సమావేశాలకు మండలంలోని కంబాల దీన్నే మాజీ సర్పంచ్ ప్రకాశం జిల్లా మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ సంయుక్త కార్యదర్శి గోళ్ళ మాల్యాద్రి నాయుడు హాజరయ్యారు. కొన్ని సంవత్సరాలుగా పంచాయతీరాజ్ బలోపేతం కోసం ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ మాల్యాద్రి నాయుడును సన్మానం చేసి శాలువాతో సత్కరించి మెమొంటోని అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు, అఖిలభారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, ఉత్తరప్రదేశ్ సర్పంచులు పాల్గొన్నారు.

సీఐగా పదోన్నతి పొందిన కొమరోలు ఎస్సై సుబ్బరాజు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు ఎస్ఐ సుబ్బరాజు సీఐగా పదోన్నతి పొందారు. గతంలో కొమరోలు ఎస్సైగా పనిచేసిన ఊస సాంబశివయ్య కూడా సీఐగా పదోన్నతి పొందారు. రాష్ట్రవ్యాప్తంగా 99 మంది ఎస్సైలు సీఐలుగా పదోన్నతి పొందిన ట్లుగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఏ బి సి హై స్కూల్‌లో సెమీ క్రిస్మస్

క్రిస్మస్ కేకు కట్ చేస్తున్న పాఠశాల యాజమాన్యం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని ఏ బి సి హై స్కూల్ నందు బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను అంగరంగ వైభవంగా అలంకరించి ,క్రిస్మస్ సూచికలతో క్రిస్మస్ పండుగ కళను ముందుగానే తీసుకు వచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ తూము శ్రీనివాసరెడ్డి, పాఠశాల డైరెక్టర్ కాలేషా బాబు, క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికీ పంపిణీ చేస్తూ, క్రైస్తవ సోదరులకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పలు చర్చిలకు సంబంధించిన ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుప్రభువు గొప్పతనాన్ని ,ప్రజల కోసం ఆయన రక్తాన్ని చిందించిన వైనాన్ని మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యా యేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంగా చదివి ఉత్తీర్ణత సాధించాలి



విశాలాంధ్ర-బేస్తవారిపేట : పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు అంటే భయపడకుండా, సమయాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రణాళిక బద్ధంగా చదివి, పాఠ్యాంశాలపై పట్టు, నైపుణ్యం సాధించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని షెడ్యూల్ కులాల సంక్షేమ సాధికారత అధికారి ఎన్ లక్ష్మానాయక్ అన్నారు. ప్రకాశం జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సాధికారత అధికారి ఒంగోలు వారి ఆదేశాల మేరకు బేస్తవారిపేట సహాయ సాంఘిక సంక్షేమ అధికారి రాజేశ్వరి ఆధ్వర్యంలో వసతి గృహాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు స్థానిక యశ్వంత్ జూనియర్ కళాశాలలో సబ్జెక్టు నిపు ణులచే ప్రేరణ తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లక్ష్మానాయక్ హాజరై మాట్లాడారు. వసతి గృహ సంక్షేమ అధికారులు, సబ్జెక్టు నిపుణులు బి రామకృష్ణ, వై నారాయణ, బీవీ రమణ, ఎం మధుసూదనరెడ్డి, కె.వై.వి రమణయ్య, ఎం. రమేష్, సరోజ, కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ కే గౌరీ కృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులు పట్ల తస్మాత్ జాగ్రత

- జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు : తమ చేతికి డబ్బులు అత్యవసరమని, బ్యాంకు సర్వీస్ పాయింట్ లేదా ఇతర దుకాణదారుల వద్దకు వచ్చి, ఫోన్ పే ద్వారా నగదు బదిలీ చేయిస్తామని, అందుకు సర్వీస్ చార్జెస్ ఇస్తామంటూ అపరిచిత వ్యక్తులు పాల్పడే సైబర్ నేరాల పట్ల సర్వీస్ పాయింట్ నిర్వాహకులు, దుకాణదారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రకాశం జిల్లా ఎస్పీ సూచించారు. ఆగంతకులు తమకి ల్యాండ్ రిజిస్ట్రేషన్, గోల్డ్ కొనుగోలు నిమిత్తం, హాస్పిటల్ మరియు ఇతర పనులకు లిక్విడ్ క్యాష్ తక్కువయిందని చెప్పి, తాము దొంగిలించిన మొబైల్ ఫోన్ ఫోన్ పే ద్వారా అమౌంట్ బదిలీ చేయించి డబ్బులు తీసుకుంటారని, ఫోన్ పోయిన వ్యక్తి సైబర్ సెల్ లో కంప్లైంట్ ఇచ్చిన వెంటనే ఆ ట్రాన్సక్షన్ ఫ్రీజ్ చేయడం లేదా మన అకౌంట్ ను హెూల్డ్ చేయుట వంటివి జరిగి పలు ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ఇటీవల పొదిలిలో ఒక బ్యాంకు సర్వీస్ పాయింట్ కు గుర్తు తెలియని వ్యక్తి వచ్చి, తనకు రిజిస్ట్రేషన్ నిమిత్తం డబ్బులు తక్కువ అయినాయని, తన స్నేహితుని నుండి ఫోన్ పే ద్వారా నగదు బదిలీ చేయిస్తానని, కమిషన్ తీసుకొని తనకు డబ్బులు ఇవ్వమని అడిగి, మొబైల్ ఫోన్ ఫోన్ పే ద్వారా రూ.59,500/- లు, సర్వీస్ పాయింట్ ఓనర్ ఫోన్ పే అకౌంట్ కి బదిలీ చేయించి, కమిషన్ చెల్లించి లిక్విడ్ క్యాష్ తీసుకొని వెళ్ళినాడు. కానీ వాస్తవానికి బెంగళూ రుకు చెందిన ఒక వ్యక్తి మొబైల్ ను దొంగిలించి, సహ ముద్దాయి సహకారంతో, ఆ మొబైల్ ఫోన్ పే నుండి, బ్యాంకు సర్వీస్ పాయింట్ ఓనర్ కి నగదు ఫోన్ పే చేయించి, డబ్బులు తీసుకోగా, మొబైల్ మరియు డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి సైబర్ సెల్ లో ఫిర్యాదు ఇవ్వటం వలన సర్వీస్ పాయింట్ ఓనర్ యొక్క ఫోన్ పే ఖాతాను బ్లాక్ చేయటం జరిగినది. ఇలాగే పలుచోట్ల దుకాణదారుల వద్ద నుండి ఫోన్ పే చేయించి వివిధ వస్తువులు తీసుకుని వెళ్ళటం జరుగుతున్నది. ఈ తరహా మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. సర్వీస్ పాయింట్ నిర్వాహకులు, దుకాణదారులు ఎవరైనా వ్యక్తులు ఈ తరహాలో డబ్బులు కావాలని వస్తే, వారి పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని, ఆధార్ కార్డు, ఫోటో, సంతకం, ఫోన్ నెంబర్ తీసుకో వాలని, ఏరోజు, ఏ సమయం ఖచ్చితంగా ఒక రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని, అదే విధంగా వారి యొక్క ఫోన్ నెంబర్ ను చెక్ చేసుకోవాలని, తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

తుఫానుల, నష్ట నివారణకు ముందస్తు చర్యలపై పార్లమెంటులో మాట్లాడిన మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి రూలు - 377 క్రింద మాట్లాడుచూ ప్రభుత్వ డేటా సమాచారం ప్రకారం ప్రపంచంలో హీన స్థితి వరద ప్రభావితం దేశంగా మనదేశం మిగిలిందని, ప్రపంచ మరణాల రేటులో ఐదో వంతు మనదేనని, ఆంధ్రప్రదేశ్ వంటి సముద్ర తీర రాష్ట్రాలలో సంభవించే తుఫానులు మరియు వాయుగుండాల వలననే తరచు వరదలు సంభవించి నష్టాలు జరుగుచున్నాయని, వాతావరణ మార్పులతోనే ఈ ప్రమాద సంభవాలు పెరుగుదల ఎక్కువగా ఉంటుందని, వీటి సమయాలు మరియు తీవ్రతలను పర్యావరణ మరియు అభివృద్ధి అంతర్జాతీయ సంస్థ అంచనా వేస్తుందని తెలిపారు. ఇలాంటి దృష్టాంతాలలో, ఆకస్మిక వరదల గురించి తగినంత ముందస్తు సమయంలో హెచ్చరికలు చేయుటకు అవసరమైన శాస్త్రీయ పరిశోధనపై దృష్టి పెట్టడానికి సమర్థవంత హెచ్చరిక సంస్థ అవసరమని, కాని మన వరద మార్గదర్శ సంస్థ కేవలం 6 నుంచి 24 గంటల సమయ ముందస్తు సమాచారం మాత్రమె ఇస్తుందని, అలాకాక 48 నుండి 72 గంటల సమయ ముందస్తు సమాచారం తెలుపుటకు మరింత దృఢమైన వ్యవస్థ అవరసరమని తెలిపారు. బలహీనమైన సిగ్నల్ బలం, విద్యుత్తు అంతరాయం మరియు దెబ్బతిన్న సమాచార నెట్ వర్కులు సమాచారాన్ని అడ్డుకోవడం వలన అదనపు సవాళ్ళను సముద్ర తీర ప్రాంతాలు ఎదుర్కొంటూన్నాయని తెలిపారు. కనుక, తుఫానులు మరియు వరదల సమయాలలో హెచ్చరికల వ్యాప్తికి, ఖచ్చితమైన నవీన సమాచారం అందించుటకు మరియు సమన్వయ తరలింపు ప్రయత్నాలు చేయుటకు సమర్థవంత ముందస్తు హెచ్చరిక సంస్థలను మెరుగుపరచుటకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు.

అంగన్వాడీలపై జగన్ ఉక్కుపాదం

- టీడీపీ హయాంలో అంగన్వాడీలకు చేయూత
- అంగన్వాడీల న్యాయ పోరాటానికి టీడీపీ మద్దతు

డాక్టర్ నూకసాని బాలాజీ

విశాలాంధ్ర-ఒంగోలు : న్యాయమైన డిమాండ్లు పరిష్కరించ మని ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తున్న అంగన్వాడీలపై కక్ష గట్టి ఉక్కుపాదం మోపడం జగన్ రెడ్డి నిరంకుశ, పెట్టుబడిదారీ విధానాలకు నిదర్శన మని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పత్రికా ప్రకటన ద్వారా విమర్శించారు. అంగన్వాడీలు చేసిన తప్పేంటి? తనను మించిన మహిళా పక్షపాతి ఎవరూ లేరంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు దంచికొట్టిన జగన్ రెడ్డికి అంగన్వాడీలపై లాఠీచార్జ్ లు, అక్రమ అరెస్ట్ లు, నిర్బంధాలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని అన్నారు. అంగన్వాడీ సెంటర్లు బద్దలు కొట్టే అధికారం జగన్ రెడ్డికి ఎవరిచ్చారు? జగన్ రెడ్డి నడుపుతోంది ప్రభుత్వమా లేక ప్రైవేటు సైన్యమా? అని నూకసాని ప్రశ్నించారు. తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తానని మాయ మాటలు చెప్పి తీరా అధికారంలోకి రాగానే మాట తప్పిన జగన్ రెడ్డిని అంగన్వాడీలు ప్రశ్నించడం తప్పెలా అవుతుందని అన్నారు.తక్కువ బడ్జెట్ ఉన్నప్పటికీ చంద్రబాబు అంగన్వాడీలకు జీతాలు పెంచి సంక్షేమం అందించారు. 2014 నాటికి అంగన్వాడీల జీతం రూ. 4,200లు కాగా రూ. 10,500కు పెంచారు. అంటే ఏకంగా రూ. 6,300 పెంచి వారికి ఆర్థిక చేయూత అందించారు. చంద్రబాబు కంటే ఎక్కువ బడ్జెట్ ఉన్నప్పటికీ జగన్ రెడ్డి అంగన్వాడీలను మోసం చేశాడు. కేవలం రూ. 1000 పెంచి చేతులు దులుపుకున్నాడు. తెలంగాణలో అంగన్వాడీల జీతం రూ. 13,650 కాగా ఏపీలో రూ. 11,500. పొరుగు రాష్ట్రంతో సమానంగా జీతం పెంచకపోగా ఆదాయ పరిమితి అస్త్రంతో అంగన్వాడీలకు సంక్షేమంలోనూ కోత పెట్టాడు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మనోవికాస కేంద్రాలుగా పనిచేసిన అంగన్‌వాడీ కేంద్రాలు జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనతో సమస్యల వలయంలో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం జీతాల పెంపుతో పాటు గడిచిన ఐదేళ్లలో 18,301 అంగన్వాడీ కేంద్రాలను నిర్మించడం జరిగింది. 55,607 అంగవాడీల ద్వారా 40 లక్షల మందికి లబ్ధి చేకూర్చాడం జరిగిందని తెలియజేశారు. జగన్ రెడ్డి మాత్రం నాడు నేడు కింద వేల కోట్లు ఖర్చు పెట్టి అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునీక రిస్తామని ఊదరగొట్టడంతోనే ఐదేళ్లు గడిపేసింది. 17,984 నూతన అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మిస్తామన్న జగన్ రెడ్డి మాటలు బూటకంగానే మిగిలాయి. అంగన్వాడీ సిబ్బందినే కాదు కేంద్రాల్లోని చిన్న పిల్లలనూ జగన్ రెడ్డి ఇబ్బందులపాలు చేస్తున్నాడు. గుజరాత్ సంస్థ అమూల్ పై ఉన్న మమకారం మన అంగన్వాడీ పిల్లలపై జగన్ కు లేదు అని విమర్శించారు. అలాగే ఫించను, అమ్మ ఒడి సాయం, ఇళ్ల పట్టాలు,నిర్మాణ రాయితీలు అందడం లేదు అని అన్నారు. అంగన్వాడీల డిమాండ్లకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటి స్తోందని, రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే. చంద్రన్న ముఖ్య మంత్రి కాగానే అంగన్వాడీల డిమాండ్ల పరిష్కారానికి, వారి సంక్షేమానికి పూర్తి చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ఎస్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఏపీఓ బులెన రావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు పాస్టర్ ముక్కర శామ్యూల్ శేఖర్ క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. ఎంపీడీవో ఏ శ్రీనివాసు మూర్తి ఏపీఎం గోపాలకృష్ణ తాసిల్దార్ ఎస్ కే సాజిదా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ హ్యాపీ క్రిస్మస్ మేరీ మేరీ క్రిస్మస్ అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్

క్రాంతి పదం సీసీలు ఎర్రారామయ్య ఎస్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు అధికారులు పాల్గొన్నారు.

స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్ ఘనంగా సెమిక్రిస్మస్

విశాలాంధ్ర-సింగరాయకొండ : స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్‌లో బుధవారం సెమిక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎంసీఏస్ శాస్త్రి వేడుకలలో కార్య క్రమాన్ని ఉద్దేశించి శాస్త్రి మాట్లాడుతూ గ్లోబల్ ఫెస్టివల్ ఐన క్రిస్టమస్ యొక్క ప్రాధాన్యతను వివరించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన స్కూల్ కరస్పాండెంట్ డా॥ గీతారాణి మాట్లాడుతూ జీసస్ క్రైస్ట్ జన్మదిన మైన క్రిస్మస్ పండుగ ప్రపంచ ప్రఖ్యతి గాంచినదని పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్ ప్రేమ, కరుణ, త్యాగానికి సింబల్ అని పేర్కొన్నారు. అలానే అన్ని జాతీయ పండుగలు ఇక్కడ సెలబ్రేట్ చేస్తూ సెక్యులరిజం వ్యాప్తికి దోహదపడం ఆనంద దాయగ మని పేర్కొన్నారు. బాలబాలికలు ఏసుక్రీస్తు పుట్టుక, మరణానంతరం తిరిగి జన్మించి దేవునిగా రావడాన్ని నృత్యరూపకం ద్వారా ప్రదర్శించారు. బాలబాలికలు వివిద రూపకాల ద్వారా ఆనందింపజేశారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి కిడ్స్‌కి, పేరెంట్స్, స్టాప్ అందరికీ పంచి పెట్టారు.

మందులు వైద్య పరికరాలపై జీఎస్టీ తొలగించాలి

ఒంగోలులో మెడికల్ రిప్రజెంటేటివ్ సమ్మె

విశాలాంధ్ర-ఒంగోలు : మందుల ధరలను తగ్గించి మందులు వైద్య పరికరాలపై జీఎస్టీ తొలగించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి డిమాండ్ చేశారు. మెడికల్ రిప్రజెంటేటివ్ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఒంగోలు కలెక్టరేట్ వద్ద సమ్మెలో జిల్లా వ్యాప్తంగా ఉన్న మెడికల్ రిప్రజెంటేటివ్స్ పాల్గొన్నారు. జివి కొండారెడ్డి మాట్లాడుతూ సేల్స్ ఆధారిత వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. నకిలీ నాసిరకం మందులు అరికట్టాలన్నారు. ఉద్యోగులకు వర్తించే ఎస్ పి ఈ చట్టాన్ని యధాతధంగా అమలు చేయాలన్నారు. మెడికల్ రిప్రజెంటేటివ్స్ న్యాయమైన డిమాండ్ల సాధనకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియ జేస్తుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ సేల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ చిరంజీవి, ప్రధాన కార్యదర్శి కోశాధికారి వి ఆంజనేయులు, సభ్యులు ఐ కె కృష్ణమోహన్, జిలాని భాష సురేంద్ర, గోపీనాథ్, మెడికల్ రిప్రజెంటే టివ్స్ పాల్గొన్నారు.

వీధి లైట్లకు థర్డ్ వైర్ ఏర్పాటు

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని అర్బన్ కాలనీలో ఎస్టీ యానాది రెండవ లైనులో వీధి స్తంభాలకు థర్డ్ వైర్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కంభం సర్పంచ్ పల్నాటి. బోడయ్య,ఉప సర్పంచ్ సయ్యద్.ఖాసిం విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వీధి స్తంభాలకు థర్డ్ వైర్ ఏర్పాటు చేసి వీధి దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో కంభం ఎగ్జిక్యూటివ్ అధికారి డి.బ్రహ్మయ్య, సచివాలయం 4 కార్యదర్శి పి.కృష్ణ మోహన్‌రెడ్డి, విద్యుత్ ఏఈ వెంకట నర్సయ్య,స్థానిక వార్డు మెంబర్ డాక్టర్ సద్దాం హుస్సేన్, పంచాయతీ ఎలక్ట్రీషియన్స్ గౌస్, కృష్ణ, రంగయ్య, విద్యుత్ లైన్ మెన్ రవీంద్రారెడ్డి,అసిస్టెంట్ లైన్ మెన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. తమ చిరకాల సమస్యను పరిష్కరించిన కంభం సర్పంచ్, ఉప సర్పంచ్‌కు స్థానిక ఎస్టీ యానాది ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గంలో నడవాలి

దర్శి నియోజకవర్గ జనసేన నాయకుడు గరికపాటి వెంకట్

విశాలాంధ్ర-దర్శి : ప్రతి మానవుడు జీసస్ అనుసరించిన మార్గంలో నడవాలని దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. దర్శిలోని పిజియన్ కాంప్లెక్స్‌లో బుధవారం పాస్టర్లకు దుస్తులు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరికపాటి వెంకట్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రబోధించిన విషయాలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని, ప్రేమతో ప్రపంచాన్ని జయించవచ్చని ఆయన తెలిపారు. బైబిల్లో చెప్పదగిన విషయాలను ఒక్క విషయాన్ని అయినా ఆచరించనిచో మానవజాతి మంచి మార్గంలో ప్రయాణిస్తారని అన్నారు. బైబిల్‌లో ఉన్న ప్రతి వాక్యము దైవ వాక్యమని కావున ప్రతి వ్యక్తి ఏసుక్రీస్తు ప్రబోధించిన బైబిల్‌ను అనుసరించాలని అన్నారు. క్రీస్తు జన్మతో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు. సమస్త జనులకు దైవ మార్గం చూపించే సమాధాన కర్తయగు క్రీస్తు యేసు

భూమి పైకి వచ్చాను. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించి మనదాన్ని ఆచరించడమే క్రీస్తు మార్గంలో నడిచినట్లు అవుతుందని ఆయన అన్నారు ముందుగా రాజంపల్లి నుండి దర్శి వరకు భారీ ర్యాలీతో బయలుదేరి వచ్చారు. దారి పొడవునా పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం సేవకులు పాస్టర్లకు బట్టల పంపిణి చేశారు. జనసేన నాయకులు గరికపాటి అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్య వైజ్ఞానిక సదస్సు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : విద్యా వైజ్ఞానిక సదస్సు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గల ఫెర్రర్ ఆడిటోరియం నందు బుధవారం నిర్వహించారు. మండల విద్యాశాఖ తరపున విద్యా శాఖాధికారి బి.మస్తాన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం పది గంటలకు పెద్దదోర్నాల మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ చిత్తూరి హారిక, మండల పరిషత్ అధ్యక్షులు గుమ్మా పద్మజ యల్లేష్‌లు గ్రీన్ రిబ్బన్ కత్తిరించి ప్రారం భించారు. కార్యక్రమంలో మండల నాయతకులుగంట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెద్దదోర్నాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌వి నారాయణరెడ్డి మరియు ఉపాధ్యాయులు కె. కిరణ్ కుమార్, పి. చంద్ర మౌళి, వి నాగమూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలం నందలి వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులచే తయారు చేయబడిన సైన్స్ మరియు గణిత నమూనాలు 82 ప్రాజెక్టులు ప్రదర్శింపబడినాయి. ఫిజిక్స్ లెక్చరర్ హుసేన్ బాష, బోటనీ లెక్చరర్ హనోక్ బాబు న్యాయనిర్ణేతలుగ వ్యవహరించారు. ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల స్థాయిలో జరిగిన ఈ ప్రదర్శనలలో జిల్లా స్థాయికి ఎంపిక కాబడిన ఐదు ప్రాజెక్టులు 23-12-2023 తేదిన మార్కాపురం బాయ్స్ హైస్కూల్ నందు జరిగే సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శింపబడతాయి. విజేతల వివరాలువ్యక్తిగత విభాగంలో సేవ్ ఎర్త్ ప్రాజెక్టు, టి.తేజ , జిపఉ పాఠశాల, రామ చంద్రకోట, మాథమేటిక్స్ గేమ్స్ వి.నాగ వంశి మాధవ్, ప్రఉ పాఠశాల పెద్దదోర్నాల బృంద విభాగంలో ట్రిగనామెట్రిక్ పార్క్ డి.శ్రీజ, కే శ్రావణి, ఏకలవ్య మోడల్ స్కూల్, బాలన్స్ డ్ డైట్ ఐ కావ్య, ఎస్ సంజన, ఏకలవ్య మోడల్ స్కూల్ టీచర్ల విభాగంలో -ఏరియా ఆఫ్ ద సర్కిల్ పి.మస్తాన్ బాయ్, గణిత ఉపాధ్యాయురాలు, జిపఉ పాఠశాల రామ చంద్రకోట, విజేతలకు సర్టిఫికెట్లు, మెమెంటోలు బహూకరించారు.

జీవనోపాధిని కల్పించి ఆదుకోవటం ఆదర్శనీయం : మారెళ్ళ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆపదలో ఉన్న మహిళకు జీవనోపాధిని కల్పించి ఆదుకోవటం సమాజా నికి ఆదర్శనీయంగా నిలుస్తుందని ప్రముఖ సంఘసేవకులు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. బుధ వారం సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాషా ఆధ్వర్యంలో చైతన్య కాలనీకి చెందిన వారికుంట్ల శ్రావణి జీవనోపాధి కోసం ప్లాస్టిక్ సామాన్లు విక్రయ తోపుడు బండిని ఏర్పాటు చేశారు. ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్ భాషా ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదరాలైన శ్రావణి భర్త బేల్దారి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తు గుండెపోటుతో మరణించాడని, వారికి ముగ్గురు పిల్లలని, ఏ ఆధారం లేని నిరుపేద శ్రావణికి బుధవారం సూర్య శ్రీ ట్రస్ట్ కార్యాలయం నందు ఆమె జీవనోపాధికి బండి ప్లాస్టిక్ సామాన్లు ప్రవాస భారతీయులు ఈదర సురేష్ సహకారంతో ఏర్పాటు చేసామన్నారు. నిరుపేదలకు సూర్య శ్రీ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలిపారు. జనసేవ నాయకులు శ్రీనివాసరావు, నేరెళ్ల శ్రీనివాసరావు,సిపిఎం నాయకులు ధారా వెంకటేశ్వర్లు,సుబ్బారెడ్డి ట్రస్టులోని దివ్యాంగులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ ప్రజానేతగా ఐదు కోట్ల మంది ఆంధ్రుల అభిమానాన్ని పొందుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలను కనిగిరి పట్టణ బీసీ సెల్ కన్వీనర్ కంటూ గురువయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు గా ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు.

కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ యాదవ్ సారథ్యంలో పల్లె సీమలు అభివృద్ధి చెందుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందుతున్నాయి అన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో ప్రజలందరూ వైసీపీ ప్రభుత్వానికి మద్దతు తెలిపి ఎమ్మెల్యే బుర్ర, ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు

మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ ప్రజానేతగా ఐదు కోట్ల మంది ఆంధ్రుల అభిమానాన్ని పొందుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభా కాంక్షలను కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, ఎస్వీఎస్ గోవర్ధన్ రెడ్డి దంపతులు బుధవారం తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు గా ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ యాదవ్ సారథ్యంలో కనిగిరి మున్సిపాలిటీతో పాటు పల్లె సీమలు అభివృద్ధి చెందుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందుతున్నాయన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో ప్రజలందరూ వైసీపీ ప్రభుత్వానికి మద్దతు తెలిపి ఎమ్మెల్యే బుర్ర, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు

ఏపీ వాసవి సత్ర సముదాయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ ప్రజానేతగా ఐదు కోట్ల మంది ఆంధ్రుల అభిమానాన్ని పొందుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలను ఆంధ్రప్రదేశ్ వాసవి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ యాదవ్ సారథ్యంలో కనిగిరి మున్సిపాలిటీతో పాటు పల్లె సీమలు అభివృద్ధి చెందుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందుతున్నాయి అన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో ప్రజలందరూ వైసీపీ ప్రభుత్వానికి మద్దతు తెలిపి ఎమ్మెల్యే బుర్ర, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

ఉచిత పాదరక్షల పంపిణీ

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి పాతగవర్నమెంట్ హాస్పటల్ నందు నటరాజ్ జ్యూయలర్స్ వారు 25మంది నిరుపేద భోద వ్యాది .గ్రస్తులకు, కుష్టువాధిగ్రస్తులకు అవసరమైన పాదరక్షలు ఉచితంగా పంపిణీ చేశారని లెప్రా సొసైటి రాష్ట్ర సమన్వయ కర్త యం.రాధిక తెలిపారు. ఆమె మాట్లాడుతూ లెప్రా సొసైటి ద్వారా ప్రతి నెలా 3వ బుధవారం స్థానిక గవర్నమెంటు ఆసుపత్రి నందు కుష్ఠు, బోధ ౯వ్యాది .గ్రస్తులకు స్వయం సంరక్షణ శిబిరములు నిర్వహి ంచి దాతల సహకారంతో పాద రక్షలుఅందిస్తున్నట్లు చెప్పారు.